నత్తల నివారణకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నత్తల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఉద్యాన, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నత్తల నివారణకు చర్యలపై సంబంధిత అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన, వ్యవసాయ అధికారులు అవిశ్రాంతంగా పనిచేయాలని, రైతులకు తగు సూచనలు సలహాలు అందించి వారిలో ధైర్యం నింపాలన్నారు. ఉద్యాన పంటలలో స్పష్టమైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఉద్యాన, వ్యవసాయ పంటలపై ఆశించి విపరీతమైన నష్టం కలిగిస్తున్న ఆఫ్రికన్ నత్తలను నిర్మూలించే పద్ధతులపై రైతులకు సూచనలు స్పష్టంగా ఉండాలని అన్నారు. పొలంలోని తుప్పలు, ఆకుల క్రింద, గాలి, వెలుతురు తగలని ప్రదేశాలలో నత్తలు ఉండి వాతావరణం అనుకూలించినప్పుడు - జులై నుండి ఫిబ్రవరి వరకు సంతానోత్పత్తి జరుగుతుందని అన్నారు. నెలకు 100 నుండి 400 గ్రుడ్లు పెట్టి పిల్లలను చేస్తుందని, నత్త జీవిత కాలం (5 -6 సంవత్సరాలు)లో సుమారు 5000 పిల్లలను పెడుతుందని తెలిపారు. ఇంత పెద్దఎత్తున పిల్లలను పెట్టడం వల్ల ఇవి బొప్పాయి, అరటి, జామ, కూరగాయలు, వక్క, ఆయిల్ పామ్ లాంటి పంటలను ఆశించి కనీవిని ఎరుగని రీతిలో రైతులకు ఆపారమైన నష్టము కలిగించే అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. నత్తలు మొక్కజొన్న, ప్రత్తి లాంటి ఇతర వ్యవసాయ పంటలకు కూడా పెద్ద ఎత్తున నష్టం కలిగించే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత రైతులు గత 3 సంవత్సరాల నుండి కేరళ నుండి వక్క మొక్కలు తెచ్చి వేసుకొన్నట్లు అధ్యయనాల్లో తెలిసిందని, తద్వారా ఇక్కడ వాటి అభివృద్ధి జరిగి ఉండవచ్చని అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు. నత్తలు అనుకూల వాతావరణంలో గ్రుడ్లు పెట్టి పిల్లలు పెట్టి అనుకూలంగా లేనప్పుడు జంఝావతి వంటి నీరు వున్న ప్రదేశాలకు వెళ్ళి అక్కడ చిత్తడి ప్రదేశాలలో లేదా తోటలలో నీరు పారడం వలన తడిచిన ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త క్రింద దాగి ఉండి మరల వాతావరణం అనుకూలించినపుడు బయటకు వచ్చి గ్రుడ్లు పెడుతున్నట్లు భావించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కొమరాడ మండలం గంగరేగువలస గ్రామంలో ఈ ఆఫ్రికన్ నత్తలు ఎక్కువుగా అభివర్తుద్ధి చెందుటకు కారణం రైతు ఒకే ఎకరంలో బొప్పాయి, జామ, వక్క చామంతి లాంటి పంటలను వత్తుగా వేయటం వల్ల గాలి, వెలుతురు సరిగా సోకని పరిస్థితులు ఏర్పడడం, వర్షం పడిన తర్వాత నేల సరిగా ఎండక పోవడం వంటి అనుకూల వాతవరణం వల్ల నత్తల పునరుత్పత్తి అధికంగా జరగడం వల్ల ఉద్ధృతి పెరిగినట్లు అంచనా వేస్తున్నామని ఆయన చెప్పారు. నత్తలకు ప్రధానంగా ఇష్టమైన బొప్పాయి పంట ఉండడం వల్ల వాటికి మంచి ఆహారం కూడా దొరికినట్లు అయిందని శాస్త్రవేత్తలు పేర్కొనడం జరిగిందని ఆయన తెలిపారు. తదీటిపై నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు వేర్ల వ్యవస్థతో పాటు కలుపు మొక్కలను, పొలం నుండి చెత్త కుప్పలను తొలగించాలని ఆయన ఆదేశించారు. పొలాన్ని శుభ్రంగా, పొడిగా ఉంచాలని, పగటిపూట మాత్రమే నీటిపారుదల ఇవ్వాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు నత్తలును ఏరి ఉప్పు నీటి ద్రావణం లో వేయాలని, మెటల్డిహైడ్ గుళికలు (2.5-49)ను ఎకరానికి 3-5 కిలోల గుళికలు వేయాలని అన్నారు. 25 కిలోల ఊక 3 కిలోల బెల్లం, 100 గ్రాముల థియోడికార్బ్, 100 మి.లీ. ఆముదం నూనె కలిపి చిన్న ఉండలు చుట్టి పొలంలో అక్కడక్కడా పెట్టుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి.ఎస్.ఎన్‌రెడ్డి, ఉద్యాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఆర్‌టీ శిక్షణ కార్యక్రమంలో పార్వతీపురం ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - బెలగాం : రాజస్థాన్ లోని ఉదయ్ పూర్‌లో గల సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సి.సి.ఆర్.టి) రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన 90 మంది ఉపాధ్యాయులకు రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ శిక్షణా శిబిరం ఈనెల 27వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 10వ తేదీ వరకూ కొనసాగుతుంది. ప్రాథమిక తరగతి బోధనలో పప్పెట్రీ ద్వారా జాయ్ ఫుల్ లెర్నింగ్ జరిగేలా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడం, విద్యార్థుల్లో జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం. ఈ శిబిరంలో భాగంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ ప్రాంతీయ సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తుండగా శుక్రవారం మన రాష్ట్రానికి చెందిన పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మహంతి వీధి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ఎస్జిటి వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మన రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపద గురించి పిపిటి ప్రదర్శన ఇంకా కోలాటం, ధింసా నృత్యం, జానపదగానం ఇలా అనేక ప్రదర్శనలు చేసి మన రాష్ట్ర గొప్పతనం గురించి ప్రాంతీయ ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులు అందించిన సాంస్కృతిక ప్రదర్శన విశేషమైన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించే కూచిపూడి నృత్యం సంప్రదాయ కథన కళలు అయిన బుర్రకథ, హరికథ లంబాడి నృత్యం కళంకారి కళలు, హస్తకళల ప్రదర్శన ఆంధ్ర సంస్కృతిని ప్రతిబింబించే తెలుగు పాటలు ప్రదర్శనలోని వైవిధ్యం, రంగుల హరిత, సంప్రదాయాల లోతు ఇతర రాష్ట్రాల శిక్షణార్థుల ప్రశంసలు అందుకుంది. ఉదయ్ పూర్‌లో జరుగుతున్న ఈ సి.సి.ఆర్.టి శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు జ్ఞాన మార్పిడి వేదికగా నిలిచి సృజనాత్మక బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ భావనను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.

కుటుంబ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉమాజ్యోతి

విశాలాంధ్ర - పాచిపెంట : కుటుంబం ఆర్థికంగా గాని సామాజికంగా గాని అభివృద్ధి చెందాలంటే మహిళలదే కీలక పాత్ర అని కృషి విజ్ఞాన కేంద్రం రాస్తా కుంట భాయ్ గృహ విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త ఉమా జ్యోతి అన్నారు. పాచిపెంట వ్యవసాయ కార్యా లయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో గిరిజన మహిళలతో మాట్లాడారు. గిరిజన మహిళలు ఆర్థిక అభివృద్ధికి పలు సూచనలు సలహాలు అందించారు .పదిమంది గిరిజన మహిళలు వచ్చినట్లయితే వారికి చిరుధాన్యాలు వాటి ఉత్పత్తులు విలువల పెంపు అలాగే అటవీ ఉత్పత్తులకు విలువల జోడింపు వంటి పలు అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తామని అన్నారు. గ్రామైక్య లేదా మండల సమైక్యల ద్వారా కృషి విజ్ఞాన కేంద్రానికి దరఖాస్తులు పెట్టుకోవచ్చని తెలిపారు. చింతపండు బ్లాక్ ల తయారీ తేనెటీగల పెంపకం చిరుధాన్యాలతో కురుకురే బిస్కెట్లు తయారీ వంటి వాటిపై కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తామని అన్నారు .కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుపతిరావు శతాభి సర్పంచ్ రామయ్య పాల్గొన్నారు

మహిళలకు శక్తి యాప్ ఒక వజ్రాయుధం వంటిది

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన, ఐపిఎస్ ఆదేశాల మేరకు, పార్వతీపురం పట్టణంలో శక్తి టీమ్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం పలు పాఠశాలలు మరియు కళాశాలల్లో, బస్ స్టాండ్స్, రద్దీ ప్రాంతాలు సందర్శించి ప్రజలకు, విద్యార్థులకు గుడ్ టచ్ %అ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 112 సేవలపై వి అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. ఇందులో భాగంగా టీం డ్రోన్‌ల సహాయంతో విస్తృత స్థాయిలో పర్యవేక్షణ చేపట్టడం జరిగింది వీటివలన విస్తారమైన ప్రాంతాలను తక్కువ సమయంలో సమగ్రంగా పరిశీలించి అనుమానాస్పద కదలికలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను తక్షణమే గుర్తించేందుకు మరియు నిలువరించేందుకు శక్తి టీం ఈ ఆధునిక సాంకేతిక వినియోగించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ కోసం ముందడుగు వేస్తోంది.ఈ అవగాహన కార్యక్రమం లో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ శ్రీనివాస రావు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోదాము తనిఖీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా శనివారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు.గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, తహసీల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ కేటగిరి,

గీత కులాల బార్లు కేటాయింపు



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఎక్సైజ్ శాఖ లాటరీ విధానంలో ఓపెన్ క్యాటగిరి బార్లు, గీత కులాలకు సంబంధించిన బార్లు కేటాయింపునకు శనివారం లాటరీ విధానం నిర్వహించామని జిల్లా మద్య నిషేధ, అబ్కారి శాఖ అధికారి బమ్మిడి శ్రీనాథుడు తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లాలో కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ సమక్షంలో జరిగిందన్నారు. ఈ విధానం పార్వతీపురం మన్యం జిల్లాలో నాలుగు బార్లకు లాటరీ విధానం ద్వారా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 19 అప్లికేషన్లకు రూ.96.90 లక్షలు వచ్చాయని శ్రీనాథుడు తెలిపారు.

చౌక ధరల దుకాణం తనిఖీ

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండల కేంద్రం లో ఎం.ఎల్ .ఎస్ పాయింట్, చౌక ధరల దుకాణంను పార్వతీపురం సబ్ కలెక్టర్ డా.ఆర్ వైశాలి శనివారం తనిఖీ చేశారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్, చౌక ధరల దుకాణంలో రికార్డులను, నిల్వలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆమె ఆదేశించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. రేషన్ పంపిణీ సమయంలో ఎటువంటి అవకతవకలు ఉండరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కువ తాసిల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాటు సారాను అరికడదాం..కుటుంబాలను కాపాడుదాం



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో నాటు సారాను అరికట్టి కుటుంబాలను కాపాడుదామని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు.మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారాయితో యువత కూడా అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. అనారోగ్యం వలన పని చేసే శక్తి తగ్గి కుటుంబ ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక వ్యక్తి ఆరోగ్యం క్షీణించినపుడు లక్షలలో ఖర్చు చేస్తున్నా ఆరోగ్యం మెరుగు కాకా మృత్యువాత పడుతున్నారని ఆయన చెప్పారు. మృత్యువాత పడటంతో కుటుంబం, ముఖ్యంగా చిన్నారుల భవిత అగమ్యగోచరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అటువంటి కుటుంబాలలో చైతన్యం తీసుకువచ్చి, నాటు సారాకు దూరం చేసి జీవనోపాదుల కల్పనకు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి విధిగా శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ ప్రాంతం గుండా, బస్సులు, ఇతర వాహనాల ద్వారా జరిగే మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే చెడు ప్రభావాలపై గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణా కాకుండా అడ్డుకట్ట వేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్.వి.మాధవ్ రెడ్డి పోలీసు శాఖ చేపట్టిన చర్యలను వివరించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ అంకిత సురాన, డీఎస్పీ ఎం.రాంబాబు, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఆశా షేక్, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను కాలనీలకు తరలింపునకు తగిన ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు పునరావాస కాలనీలకు తరలింపుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు అందించడానికి భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునర్వాట్లుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్ని ఎకరాలకు ప్రతి పాదనలు వచ్చాయని అధికారులను ఆరా తీసారు. పునరావాస కాలనీలకు నిర్వాసితులు సందర్శించడానికి పర్యటనా ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యుత్తు, మంచినీటి సదుపాయాలు సమస్యలు పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు సాగుకు అనుకూలంగా ఉన్న భూములు కేటాయించాలన్నారు. జీలుగుమిల్లి, బుట్టాయ గూడెం, కుక్కనూరు గ్రామాల్లో భూములు సేకరించాలని ఆదేశించారు. ఇందుకూరు పేట గ్రామానికి స్మశాన వాటికకు భూమిని సేకరించాలని చెప్పారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏపిఓ కె. సింహచలం, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పిఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడ వరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలి

మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ తన పర్యటనలో భాగంగా పాడేరులో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల సందర్శించారు. నేటికీ చేపట్టిన పనులపురోగతి పై ఆరా తీశారు. లెక్చరర్ గ్యాలరీస్ పరిశీలించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎనాటమీ డిసెక్షన్ హాల్లో కడావర్స్ మరియు వాటి డిసెక్షన్ గురించి డాక్టర్ లక్ష్మీ కుమారి గారిని అడిగి తెలుసుకున్నారు, బయోకెమిస్ట్రీ ఫిజియాలజీ ల్యాబ్స్ ని ఇన్స్పెక్ట్ చేశారు. పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. లైబ్రరీ విజిట్ చేసి ఈ లైబ్రరీ త్వరగా స్టూడెంట్స్ కి అందుబాటులో ఉంచాలన్నారు. సీనియర్ రెసిడెన్స్ క్వార్టర్స్, గర్ల్స్ హాస్టల్,బాయ్స్ హాస్టల్ ని ఇన్స్పెక్ట్ చేశారు, స్టూడెంట్స్‌కి బాస్కెట్బాల్ వాలీబాల్, షటిల్ కోర్ట్ త్వరగా అందుబాటులో ఉంచాలని ఏపీ ఎంఎస్ఐడిసి, ఈఈ ఎన్.సి.సి కాంట్రాక్టర్స్ కి సూచనలు ఇచ్చారు, సిసి కెమెరాలు, స్ట్రీట్ లైట్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. క్యాంపస్లో సేఫ్టీ ఇంపార్టెంట్ అని సూచనలు ఇచ్చారు, స్టూడెంట్స్ కోసం గ్రౌండ్, ఆడిటోరియం ఫెసిలిటీ ఉండాలన్నారు.

మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని మృతి

విచారణకు ఆదేశించిన ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర - రంపచోడవరం : అల్లూరి జిల్లా మారేడిమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది ఏడవ తరగతి చదువుతున్న చెదల దివ్య తేజ (12) అనే గిరిజన విద్యార్థిని మృతి చెందింది. ఈ రోజు ఉదయం స్నానం చేసి పాఠశాలకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోయిందని పాఠశాల సిబ్బంది చెబుతుండగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయం లో విద్యార్థిని స్నానానికి వెళ్ళినప్పుడు జారీ పడటంతో తలకు బలమైన గాయం అయినా పాఠశాల సిబ్బంది పట్టించు కోలేదని శనివారం ఉదయం విద్యార్థిని కళ్ళు తిరిగి పడి పోవడంతో వెంటనే మారేడుమిల్లి పీహెచ్‌సికీ తరలించిన క్రమంలో అక్కడ వాంతులు అవుతుండటం తో వెంటనే రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మారని గిరిజన సంక్షేమ శాఖ అధికారుల తీరు : గిరిజన సంక్షేమ శాఖ అవినీతి కీ కేర్ ఆఫ్ అడ్రెస్స్ గా మారిపోయిందని ఆశ్రమ పాఠశాల నుండి నెల నెలా మాముళ్లు తీసుకుంటూ క్షేత్ర స్థాయి లో పర్యటించక పోవడం తో హాస్టల్ ల పై అధికారుల పర్యవేక్షణ లేక పోవడం తో ఆశ్రమ పాఠశాల ల సిబ్బంది ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ గిరిజన విద్యార్థుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్నారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని చాలా కాలంగా ఆరోపణలు వినిపిస్తున్నా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు.

సీపీఐ డిమాండ్ : గిరిజన విద్యార్థిని మృతి పై సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మీడియా తో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ అధికారుల తీరు వల్లే ఏజెన్సీ లో గిరిజన విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయని ముందు గిరిజన సంక్షేమ శాఖ అధికారుల పై చర్యలు చేపట్టాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ని కోరారు.

సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలం లోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా మాస్టర్ ట్రైనర్ శారదకుమారి అన్నారు. స్థానిక ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో గురు, శుక్ర వారాలలో స్థానిక గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహం వద్ద నిర్వహించిన ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజులు శిక్షణా కార్యక్రమానికి సంబంధించి ముగింపు రోజైన శుక్రవారం మండల కార్యదర్శులు, విఆర్వోలు, మహిళా సంరక్షణ అధికారినిలు, ఇంజనీరింగ్, సచివాలయ సంక్షేమ అధికారినిలు హాజరైన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విలేజ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పలు సమస్యలు పరిష్కరించేందుకు మండలంలో వివిధ గ్రామాలను ఎంపిక చేసామన్నారు. ఈ గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టడం త్రాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మొదటి విడతగా ఎంపిక చేసిన 31 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి, ఎంఈఓ పనసల ప్రసాద్, సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారిని గడుతూరి స్వర్ణలత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎన్ టి రామారావు వివిధ శాఖల ఉద్యోగులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీపుల సాసి నెంబర్లు మార్చడంలో కొమ్మోజీ సత్తిబాబు దిట్ట

జీపులు జిమ్మిక్కులు చేసి అమాయక గిరిజనులకు అమ్మడం మొదటి రకం

ఒకే నెంబర్‌తో రెండు జీపులు అమ్మకం

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : ఎలాంటి జీపులైన జిమికులు చేసి సాసి మెంబర్లు మార్చేసి అమాయక గిరిజనులకు లోన లోటరం పైన పట్టారం అనే చందంగా తయారు చేసి ఇట్టే బురిడి కొట్టి కొమ్మోజీ సత్తిబాబు ఇట్టె అమె స్తరంటే నమసక్యంగ లేదా...? అంటే ఉందనే చెప్పాలి ఎందుకంటే అదొక వ్యాపార హబీగా మార్చు కొన్నాడు. తక్కువ ధర లకు కొనుగోలు చేసి జిమ్మికులు చేసిఎక్కువ లాభాలకు అమ్మకాలు చేస్తుంటాడు. అదికూడా తన ఇంటి దగ్గరే ఎవరికి అనుమానం రాకుండా సాసి మెంబర్లు కొట్టి అమ్మేస్తుంటాడు. ఒకే నెంబర్ తో రెండు జీపులు మన్యంలో తిరుగుతుండడంతో దాన్ని చూసి మన్యం వాసులు ఒక్కసారిగా కంగుతున్న పరిస్థితి ఉంది.ఇదివరకు మారుమూల ప్రాంతాల్లో అమ్మినందుకు ఈ తంతు బయట పడింది. అప్పటివరకు ఈతని వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా కోన సాగింది. కాని పాపం పండి బయట పడింది. ఇలా ఎన్ని చీకటి వ్యాపారాలు చేశాడో ఎవరికి ఎరుక. పోలీసులు, రవాణా శాఖ అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

అంకితభావంతో ఉత్తమ సేవలందించిన పి.ఆర్.ఓ రాములు



విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా అంతకిత భావంతో డివిజనల్ పౌర సంబంధాల అధికారి, సహాయ ప్రాజెక్టు అధికారిగా రాములు ఉత్తమ సేవలను అందించారని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. రాములు సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. శనివారం డివిజనల్ పిఆర్ఓ పి. రాములు పదవి విరమణ సందర్భంగా డివిజనల్ పిఆర్ఓ రాములును డ్రైవర్ కన్నబాబును కలెక్టర్ చాంబర్ లో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార కార్య క్రమాలు, సమావేశాలు, ప్రెస్ మీట్లు ఏర్పాటు, మీడియా సమస్యయంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. అధికారులు చెప్పిన పనులను సకాలంలో నెరవేర్చేవారని అన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కె.బి.ఎం.సింగ్ మాట్లాడుతూ 1995 లో పబ్లిసిటీ అసిస్టెంటుగా ఉద్యోగంలో చేరి డివిసల్ అధికారిగా రిటైరవుతున్నారని అన్నారు. సమాచార శాఖ లో ప్రభుత్వ ఉద్యోగం పొందిన దగ్గర నుండి పదవీ విరమణ వరుకు విధుల్లో చురుకైన పాత్ర పోషించారని క్రమ శిక్షణ, సమయపాలనతో పనిచేసారని అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పాడేరు ఐటిడిఏలో పిఆర్ఓగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 30 సంవత్సరాలు సేవలందించి ఐటిడి ఏపిఓలు, జిల్లా కలెక్టర్ల నుండి మన్ననలు పొందారని అన్నారు. అనంతర సమాచార శాఖ సిబ్బంది జ్ఞాపికను అందజేసి సన్మానించారు.ఎ సమాచార శాఖలో సేవలందిస్తున్న మరొక ఉద్యోగి డ్రైవర్ ఎ. కన్నబాబు పదవీ విరమణ పొందారు. సమాచార శాఖ ఉద్యోగులు, సబ్బింది సన్మానించారు. 39 సంత్సరాలు సమాచార శాఖలో విధులు నిర్వహించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా డివిసల్ పిఆర్ఓ, పి.రామలు మాట్లాడుతూ అధికారులు, ప్రాత్రికేయులు సహ కారంతో విజయవంతంగా విధులు నిర్వహించానని అన్నారు. 30 ఏళ్ల సహకారం అందించిన అధికారులకు, పాత్రికేయులకు కార్యలయం సిబ్బందికి ధన్యవాదాలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు పి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ కె. సంధ్యారాణి, కార్యాలయం సిబ్బంది పుష్ప ,వరలక్ష్మీ బహదూర్ తదితరులు సహాయకులు పాల్గొన్నారు.

150 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - మోతుగూడెం : డొంకరా ఎస్సై శివకుమార్ కు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు మర్రిగూడెం గ్రామ శివారులో ఉండి ఒరిస్సా రాష్ట్రం లో దళారులకు తరలిస్తున్న బలరాము అను వ్యక్తి మూడు ప్లాస్టిక్ బస్తాల్లో సుమారు 7.5 లక్షలు విలువచేసే 150 కేజీల గంజాయి పట్టుబడింది. గంజాయితో పట్టుబడిన బలరామును గెజిటెడ్ అధికారి మరియు మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి దర్యాప్తు అధికారైన చింతూరు సర్కిల్ సిఐ సిహెచ్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ముద్దాయిని రిమాండ్‌కు తరలించారు.

జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొందిన శ్రీ భవాని ఆర్గానిక్స్

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని అరకు సంత బయలు లో శ్రీ భవాని ఆర్గానిక్ తేనె జాతీయ స్థాయికి గుర్తింపు పొందిందని అధికారులు కూడా నిర్ధారించి జాతీయ ధ్రువీకరణ పత్రం కూడా అందించారని శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనె యాజమాని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ భవాని ఆర్గానిక్ యజమాని మాట్లాడుతూ అరకు సంతబాయిలో శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనె విక్రయిసున్నామని, మా వద్ద ఉండే స్వచ్ఛమైన తేనెను అనేకమంది అధికారులు వినియోగించి, వినియోగించిన తేనెను కూడా నిర్ధారించి స్వచ్ఛమైన తేనె అని కూడా అధికారులు జాతీయ స్థాయి వరకు గుర్తింపు తీసుకువచ్చి జాతీయ ధృవపత్రం కూడా అందించారనిచెప్పారు. శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనె పర్యటకులతోపాటు అనేకమంది పెద్దపెద్ద అధికారులు కూడా వినియోగించారని చెప్పారు. ఇతర జిల్లాల నుంచి కూడా అనేకమంది అధికారులు అరకు సందర్శించిన అధికారులు శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనెను వినియోగించారని చెప్పారు. దీంతో తేనె వినియోగించడం వల్ల ఆరోగ్యపరంగా అనేక లాభాలు పొందామని ఇది స్వచ్ఛమైన తేనె అని అనేకమంది అధికారులు కూడా మెచ్చుకొని ప్రశంసాలు తెలిపారని చెప్పారు. కొంతమంది అధికారులు శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనెను వినియోగించి ఇది స్వచ్ఛమైన తేనె అని నిర్ధారించారని కూడా చెప్పారు. శ్రీ భవాని ఆర్గానిక్ స్వచ్ఛమైన తేనెగా జాతీయస్థాయి వరకు గుర్తింపు పొంది స్వచ్ఛమైన తేనెగా నిర్ధారించి అనేకమంది అధికారులు కూడా ధ్రువపత్రాలు అందించారని చెప్పారు.

ముంపు సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - కూనవరం : పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల నిర్వాసితులు ఎదుర్కొనే సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన సేన తో సేనాని అనే కార్యక్రమంలో ముంపు మండలాల నుంచి జనసేన వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, చింతూరు మండల అధ్యక్షుడు మడివి రాజు, కుంజ అనిల్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ కు ఇచ్చారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న తీరుగా నిర్వాసితుల పునరావాస కాలనీల నిర్మాణం జరగట్లేదని ఒకపక్క వరదలు ముంచెత్తుతుంటే ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు పరుగులు పెడుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

నష్టపరిహారం విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని పరిహారం ఇప్పించి కాలనీల నిర్మాణం పూర్తి చేస్తే వెళ్లిపోతామని మంత్రికి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తానే స్వయంగా తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

మొబైల్ రికవరీ మేళా ద్వారా 206 మొబైల్ ఫోన్లను రికవరీ

విశాలాంధ్ర - బెలగాం : పోగొట్టుకున్న, దొంగలించబడిన సుమారు 42 లక్షల విలువైన 206 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు తెలిపారు. శనివారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో గత ఆరు నెలలలో వివిధ కారణాలు వళ్ళ పోగొట్టుకున్న/ దొంగలించబడిన మొబైల్ ఫోన్లును సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి నేడు 'మొబైల్ రికవరీ మేళా" అనే కార్యక్రమం ద్వారా బాధితులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు పేర్కొన్నారు. బాధితులు మొబైల్ పోయిందని కంప్లైంట్ చేసి ఉంటే, పోయిన మొబైల్ దొరికి ఉంటే వారికి సమాచారం ఇచ్చి పిలిపించి నిర్ధారించుకొని మొబైల్ అప్పగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, మాట్లాడుతూ ఎవరైతే ఫోన్లును పోగొట్టుకున్నరో/ దొంగలించబడినవో సంబంధిత బాధితులు పోలీస్ స్టేషన్ లలో కంప్లైంట్ చేసిన లేదా సిఈఐఆర్ పబ్లిక్ వెబ్ సైట్ లో ఆలస్యం లేకుండా బ్లాకింగ్ అభ్యర్థన ద్వారా రిజిస్టర్ చేసుకున్నట్లయిన, ఆ కంప్లయింట్లు ఆధారంగా సదరు మొబైల్ యొక్క నెంబర్లు బ్లాక్ అయిన తరువాత ఆ రిక్వెస్ట్ ను మేము రిసీవ్ చేసుకుని, సదరు మొబైల్ ను ట్రాక్ చేసి, రికవరీ చేసిన తరువాత మొబైల్ ను అన్ బ్లాక్ చేసి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి ఇస్తున్నామని అన్నారు. భాదితులు పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని వెతికి సేకరించి బాధితులకు అందజేస్తున్నామని ఈ తరహాలో పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో 2025 సం., గత ఎనిమిది నెలల కాల వ్యవధిలో పోగొట్టుకున్న/ దొంగలించబడిన సుమారు 206 ఫోన్ల ను రికవరీ చేయడం జరిగింది అని తెలిపారు. వాటిని భాదితులకు అందజేస్తున్నట్లు, వాటి యొక్క మొత్తం విలువ సుమారు 42 లక్షల రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ వివరించారు. ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞానం కొరకు, ఇతర అత్యవసర సమాచారం కోసం మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిలో వ్యక్తిగత, బ్యాంకు, ఇతర గోప్యమైన వివరాలు ఉండవచ్చు. నేరస్తులు వాటిని దుర్వినియోగ పరచవచ్చు. ఈ క్రమంలో ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో బాధితులు ఉంటారని అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు.అదే విధంగా దొరికిన మొబైల్స్ ను లేదా రశీదులు లేకుండా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్స్ ను కొనుగోలు చేయడం మంచిది కాదని, వాటి వలన చట్టపరమైన ఇబ్బందులు ఏర్పడవచ్చున్నారు. కావున, ఎవరికైనా మొబైల్ దొరికితే వాటిని స్థానిక పోలీసు స్టేషనుకు అప్పగించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీ గారు కోరారు.అనతి కాలంలోనే పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేయడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. పోగొట్టుకున్నఅతి విలువైన మొబైల్ ఫోన్లను అతి తక్కువ కాలంలోనే ఫోన్లు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు సిబ్బందిని మరియు ఇతర పోలీస్ పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ ప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన, ఐపిఎస్, పాలకొండ సబ్ డివిజన్ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, సోషల్ మీడియా,సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, ఎస్బి సి ఐ రంగనాథం, సిసిఎస్ సిఐ ఎం.అప్పారావు, , డిసిఆర్బి సిఐ ఆదాం, ఏఆర్ ఆర్ఐ నాయుడు, సోషల్ మీడియా, సైబర్ సెల్ ఎస్సై రవీంద్ర రాజు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

డాక్టర్ జగన్ మోహన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ఆర్టీసి కాంప్లెక్స్ వెనుక గల గణేష్ నగర్ లో గణేష్ నగర్ డెవలప్ మెంటల్ సొసైటీ వారు పార్వతీపురం మన్యం జిల్లా ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావుకు ఉత్తమ సేవలు అందించి నందుకు గాను శుక్రవారం రాత్రి "వినాయకచవితి" వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రం బహూకరించి, పూలగుచ్చం అందించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. గణేష్ నగర్, టీచర్స్ కోలనీ వాసులుగా మరింత ఉత్తమ సేవలను అందించాలని కోరుతూ డా. జగన్మోహన్ రావును అభినందించారు. కార్యక్రమంలో గణేష్ నగర్ డెవలప్ మెంటల్ సొసైటీ సభ్యులు,గణేష్ నగర్ టీచర్స్ కోలనీ వాసులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - అడ్డతీగల : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమండ్రి వారి ఆదేశాల మేరకు, చైర్మన్ కం మేజిస్ట్రేట్, అడ్డతీగల వారి సూచనల ప్రకారం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం లో భాగంగా ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం అడ్డతీగల మండలంలోని డొక్క పాలెం గ్రామంలో బాల్య వివాహాలు, ఎర్లీ ప్రెగ్నెన్సీ మరియు వాటి దుష్ప రిణామాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ శ్రీ అడ్వకేట్ శ్రీ ఈ. గౌరీ శంకర్ బాల్య వివాహాల చట్టం, అలాగే బాల్య వివాహాల వలన కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఏమరుపాటుగా ఉంటే ప్రమాదమే

సల్లాయి గ్రామంతో పాటు పరిసర గ్రామాలు ముప్పు

విశాలాంధ్ర - చింతపల్లి : సల్లాయి గ్రామ సమీపంలో వంతెన ప్రమాద భరితంగా తయారయింది. మండలంలోని కొమ్మంగి పంచాయతీలోని ఈ గ్రామం కనీస మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతోంది. చినుకు పడితే చిత్తడిగా తయారయ్యే ఈ గ్రామంలో కనీసం సిమెంటు రహదారులు కల్పించక పోవడం విడ్డూరం. రౌరింతాడ గ్రామం నుంచి ఈ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటు చింతపల్లి మండలానికి గాక జీకే వీధి, కొయ్యూరు మండలాలకు వెళ్లే పలు గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉంది. ఇటువంటి రహదారిపై భారీ వాహనాలైన టిప్పర్లు తిరుగు తుండడంతో వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ మధ్యకాలంలో అల్పపీడన ప్రభావాలతో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా వంతెన ఇరువైపులా కోతకు గురైంది. వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదు. ద్విచక్ర వాహనాలే అంతంతమాత్రంగా తిరగ వలసిన ఈ రహదారిలో భారీ వాహనాలు తిరుగుతుండడం వలననే వంతెనకు ఇటువంటి దుస్థితి దాపురించిందని, ఈ వంతెన కుంగితే చాలా గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సల్లాయి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి వంతెనను పునర్నిర్మించడంతో పాటు సల్లాయి గ్రామానికి సిమెంటు రహదారులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

లక్కవరపుపేట వైసీపీ గ్రామ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం లక్కవరపుపేట పంచాయతీ లో వైసీపీ గ్రామ కమిటీలు అనుబంధ కమిటీలు వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. లక్కవరం పేట గ్రామ కమిటీ పంచాయతీ అధ్యక్షులుగా బురిడీ చిన్నబ్బాయి ప్రధాన కార్యదర్శి వంతల నారాయణరావు, కంకిపాటి ప్రకాష్ రావు, రైతు విభాగం అధ్యక్షులుగా కంకిపాటి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా మొట్టడం జోగి దొర, కొనిశెట్టి రాంబాబు, మహిళా విభాగం అధ్యక్షులుగా మచ్చల రాజకుమారి, ప్రధాన కార్యదర్శిగా కంకిపాటి రామలక్ష్మి, పూజారి రాజులమ్మ, యూత్ అధ్యక్షులుగా కొర్ర రమణ, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా వంతల సూరిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఎమ్మెల్యే లిబరీ, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా కొర్ర గోపి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులుగా గమ్మెల శ్రీను, వాలంటరీ విభాగం అధ్యక్షులుగా సేంద్రియ లక్ష్మణ్, అంగన్వాడి విభాగం అధ్యక్షులుగా పాంగి సుబ్బారావు, బూత్ కమిటీ అధ్యక్షులుగా సూర్ల సాయిబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీకే విధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయని కుమారి, వైసిపి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణకుమార్, రిమల బాలకృష్ణ, సర్పంచ్ లు కుందేరి రామకృష్ణ వీరేంద్ర ప్రసాద్ నాగులమ్మ, ఎంపీటీసీ ముట్టడం సత్యనారాయణ, పోతురాజు కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు కుర్ర బాబి, ప్రధాన కార్యదర్శులు వంతల చంటిబాబు, పెదవలస పంచాయతీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, వైసిపి సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్మా విత్తనాల పంపిణీలో పేసా కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలి

విశాలాంధ్ర - జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలంలో రైతులకు రాజ్మా చిక్కుళ్ళ పంపిణీ కార్యక్రమంలో ప్రజల చేతనే ఎన్నుకో బడ్డ పేసా కమిటీ సభ్యులకు అలాగే కూటమి నాయకులకు అధికారులు భాగస్వామ్యం కల్పించాలని గూడెం కొత్త వీధి పేసా కమిటీ కార్యదర్శి, జనసేన పార్టీ నాయకులు గబులంగి గణేష్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో ఐదవ షెడ్యూల్ ఏరియాలో పేసా కమిటీ సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

మత్స్యకారుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుంది

విశాలాంధ్ర - పాచిపెంట : గిరిజన మత్స్య కారుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని పాచిపెంట మండల పరిషత్ అధ్యక్షురాలు బి.ప్రమీల అన్నారు. కోడి కాళ్ళ వలస గిరిజన గ్రామానికి చెందిన జన్ని బాలరాజు గల్లంతయి మృతి చెందడంతో శనివారం ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు సంవత్సరం మూడు నెలలు అవుతున్నప్పటికీ, గిరిజన మత్స్యకారులను సబ్సిడీ ద్వారా అందించవలసిన బోట్లు, సేఫ్టీ జాకెట్లు, వలలు అందించే పరిస్థితి లేదన్నారు.పొట్టకూటి కోసం వేటకు వెళ్లిన గిరిజన మత్స్యకారులు ప్రమాదవశాత్తు నాటు పడవలు బోల్తా పడే సమయంలో సేఫ్టీ జాకెట్స్ లేకపోవడంతో జలాశయంలో గల్లంతై మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఈ విషయంలో ఒక గిరిజన కులానికి చెందిన మహిళగా ఆవేదన వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. పెద్ద గడ్డ జలాశయంలో ఇలా వేటకు వెళ్లి ఇప్పటివరకు సుమారు ఆరుగురు వరకు గిరిజన మత్స్యకారులు మృతి చెందారని తెలిపారు. గిరిజన మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలా గిరిజనులు మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. పెద్దగెడ్డ జలాశయానికి సాగునీరు విడుదలకు వచ్చిన మంత్రి సంధ్యారాణి గిరిజన మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని చెప్పిన మాటలు, మూటలుగా మిగిలాయిని అన్నారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ తక్షణమే స్పందించి గిరిజన మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, లైఫ్ జాకెట్లు, వలలు అందజేయాలని కోరారు.

సీఐటీయూ 11వ జిల్లా మహా సభల జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బలిజిపేట : సీఐటీయు మండల కన్వీనర్ కే.దాలమ్మ, కో కన్వీనర్ యు లక్ష్మి మాట్లాడుతూలి కార్మికులు స్వాతంత్రకు పూర్వమే పోరాడి సాధించుకున్న 8గంటల పని హక్కును హరిస్తూ 12 గంటల పని విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వచ్చాయి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదు, కార్మికులకు రక్షణగా ఉన్న 44 రకాల చట్టాలను కుదించి నేడు నాలుగు లేబర్ కోడ్‌లగా మార్చు, రాత్రిపూట మహిళల చేత పనిచేయడం అన్యాయమని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడి తాము సాధించుకున్న హక్కుల సాధనకై సెప్టెంబర్ నెల 13, 14 తేదీల్లో జరుగుతున్న జిల్లా మహాసభలో చర్చించడం జరుగుతుంది. అన్ని వర్గాలకార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

గిరిజన బాలికల వసతి గృహంలో బాలిక అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - మారేడుమిల్లి : అల్లూరి జిల్లా మారేడుమిల్లి బాలికల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత ఆశ్రమ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న గిరిజన బాలిక మృతి చెందటం కలకలం రేపింది. వివరాలకు చెదల దివ్య తేజ (12) 7 వ తరగతి శనివారం ఉదయం పాఠశాలకు సిద్ధమవుతు ఒక్కసారిగా హటత్తుగా కుప్పకూలటం జరిగిందని హాస్టల్ సిబ్బంది తెలపటం జరిగింది. హుటాహుటిన హాస్టల్ సిబ్బంది మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగ, మరలా మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా హాస్పిటల్ కి తరలించగా అప్పటికై దివ్యజ్యోతి మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లి దండ్రులు, బంధువులు గొందివాడ గ్రామంనుండి రంపచోడవరం హాస్పిటల్ చేరుకొని ఒక్క సారిగా విలపించటం పలువురిని కలిచివేసింది. అల్లరి ముద్దుగా పెంచుకున్న మా కూతురు మరణం హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణించింది అని విలపించారు. ఈ క్రమంలో బాలిక మృతిపై పలు అను మానాలు చోటు చేసుకున్నాయి. మారేడుమిల్లి ఆరోగ్య కేంద్రం నిర్లక్ష్యమా, లేక హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యమా తెలియాల్సి వుంది. ఇదిలా ఉంటే దీనికి బాద్యులపై పూర్తి విచారణ తదుపరి కఠిన చర్యలు తీసుకుని పోస్టు మార్టం నిర్వహించాలని ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం వారిని తల్లి దండ్రులు, బంధువులు ఆరోపించారు.

బలపం కోరుకొండ ప్రధాన రహదారికి మోక్షమెప్పుడు..?

విశాలాంధ్ర - చింతపల్లి : లోతుగెడ్డ వంతెన నుండి బలపం కోరుకొండ వరకు అధ్వాన్నంగా తయారైన ప్రధాన రహదారికి మోక్షమెప్పుడని ఆ పంచాయతీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లా డుతూ ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన బలపం పంచాయితీ తరతరాలుగా అభివృద్ధికి ఆమడ దూరాన ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని భావించిన తరుణంలో లోతుగెడ్డ వంతెన నుండి మూలగరువు వరకు ఉన్న తారు రోడ్డును పోలీసుల పుణ్యమా అని బలపం కోరుకొండ వరకు తారు రోడ్డుగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో అల్పపీడన ప్రభావాలతో కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలలో వర్షపు నీరు నిండుకోవడం, వాహనాల రాకపోకలతో చిత్తడిగా మారిన రహదారి వలన ప్రమాదాలు చోటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టడం వలన మండలంలోని బలపం పంచాయితీ ఒక్కటే కాకుండా తమ్మంగుల, కుడుము సారి తదితర పంచాయతీలు, జీకే వీధి జి, మాడుగుల మండలాలకు చెందిన కొన్ని పంచాయతీల ప్రజలకు, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలు గ్రామాలకు రహదారి సౌకర్యం సులభం అవుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి చెందిన పాలకులు, సంబంధిత ఉన్నతాధికారులు ఈ ప్రధాన రహదారి నిర్మాణానికై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

విద్యార్థిని మృతిపై ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ

వార్డెన్‌తో పాటు మారేడుమిల్లి పీహెచ్‌సి వైద్యధికారిణి సస్పెండ్

విశాలాంధ్ర - రంపచోడవరం : మారేడుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న చెదల దివ్య తేజ మృతిపై ఐదుగురు సభ్యులతో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసే విధంగా కమిటీ నియమించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం రాత్రి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంప్ కార్యాలయం నుండి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ మారేడుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చదల దివ్య తేజ మృతి పై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదిక సమర్పించే విధంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ వారితో పాటు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డేవిడ్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారెడ్డి, గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావనతో మొత్తం ఐదుగురు సభ్యులతో విచారణ అధికారులుగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. విచారణలో ఎవరైనా తప్పు చేసినట్టు రుజువైనచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదే విధంగా మారేడుమిల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దివ్యతేజ విషయంలో విధులపై నిర్లక్ష్యం వహించినందుకుగాను వార్డెన్ యస్. సీతమ్మను, మారేడుమిల్లి ప్రాథమిక వైద్యాధికారిని గుణశ్రీ ని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్‌గా నియమించుకున్న నర్సును రిమూవ్ చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

రేఖపల్లిలో మహా అన్నదానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా రేఖపల్లి జంక్షన్ ప్రక్కన దుర్గ భవాని ఆటో యూనియన్ వారు శనివారం శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధి ప్రాంగణంలో స్వామివారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు యావన్మంది తండోపతండలుగా తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్త కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేశారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి తన్మయత్వం చెందారు.

గంబుసియా చేపలను చెరువులో విడుదల చేసిన పెదవలస ఆరోగ్య వైద్య సిబ్బంది

విశాలాంధ్ర - జీకే వీధి : పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యాధికారి పృథ్విస ఆధ్వర్యంలోని సీలేరు సబ్ యూనిట్ పరిధిలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా గంబుషియా చేపలను పెదవలస గ్రామం చెరువులోని విడుదల చేయడమైనదని సీలేరు సబ్ యూనిట్ అధికారి పోతురాజు తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ సెకండ్ రౌండ్ ఏసీఎం ఇండోర్ రస్ డ్యాయల్ స్ప్రే సెలెక్ట్ అయినటువంటి 131 గ్రామాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పోతురాజు శ్రావణి సంధ్య, హంస, అసిస్టెంట్ సూపర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ లక్ష్యాలను సాధించాలి : ఎంఈఓ 1 సింహాచలం



విశాలాంధ్ర - బలిజిపేట : స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ లక్ష్యాలను సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం అన్నారు. శనివారం వంతరాం, బలిజిపేట క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ క్లస్టర్ కాంప్లెక్స్ ద్వారా వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, ఉపాధ్యాయుల నైపుణ్యాలను పంచుకోవడం, మరియు విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణాన్ని అందించేందుకు దోహద పడుతుందన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి, బోధనా నాణ్యతను మెరుగుపరుచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల్లో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా ఉపయోగించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎంలు వి వెంకట నాయుడు, చిన్ని వెంకటరమణ, రిసోర్స్ సబ్జెక్టు టీచర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్మా చిక్కుళ్ళు రైతు సేవా కేంద్రంలో తీసుకోండి



విశాలాంధ్ర - జీకే వీధి : జికె వీధి మండలం లో సోమవారం రాజీమా చిక్కుల్లు మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు సమక్షంలో వ్యవసాయ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. మండలంలో రెండవ తేదీ నుండి పంచాయతీల పరిధిలో అన్ని సచివాలయం కేంద్రాలలో రాజ్మాచిక్కుల్లు పంపిణీ కార్యక్రమం జరగాలని ఆయన అన్నారు. సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్స్ అన్ని గ్రామాలకు ఒకేసారి అన్ని గ్రామాలకు కాకుండా గ్రామల వారీగా 2, 3. గ్రామాల సోప్పున లిస్టు వ్రాసుకొని రైతులకు పంపిణీ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పంచాయతీలలో ఉన్నట్టు వంటి గ్రామ కమిటీ, పిసా కమిటీ నాయకులను సర్పంచ్ ఆధ్వర్యంలో రాజ్మా చిక్కుళ్ళు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. రైతు లు పట్టా, ఆధార్,రేషన్ కార్డు జెరాక్స్ లు తీసుకోరావాలని ఆయన సూచించారు. ఆగస్టు నెల 20 తేదీ లోపు పంపిణీ చేయాలన్నారు. అధిక వర్షాలు వల్ల పంపిణీ చేయ లేక పోయాం ఇప్పటికే సగం జల్లులు అవ్వాలని వర్షం కారణంగా పరిస్థితులు అధికమించడం వల్ల పంపిణీ చేయలేకపోయామని వారు తెలిపారు. సోమవారం నుండి పంపిణీ చేస్తారు రైతులందరూ విత్తనాలు తీసుకోవాలని ఆయన కోరారు.

శిక్షణ శిబిరంలో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ టీచర్ల సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - అడ్డతీగల : ఉదయపూర్ లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ సిసిఆర్టి రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో 13 రాష్ట్రాల నుండి ఎంపికైన 90 మంది ఉపాధ్యాయులను రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ అనే శిక్షణ శిబిరం ఈ శిక్షణ ఆగస్టు 27న ప్రారంభమై సెప్టెంబర్ 10 వరకు కొనసాగుతుంది ప్రాథమిక తరగతి బోధనలో పప్పెట్రీ వినియోగం ద్వారా జైపూర్ లెర్నింగ్ జరిగేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దరమే కాకుండా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత భావాన్ని పెంపొందించడంలో ఇది దోహదపడుతుంది. ఈ శిబిరంలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఉపాధ్యాయుల బృందాలను తమ ప్రాంతీయ సంస్కృతిక ప్రదర్శనలు ఇస్తుండగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయుల బృందం ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. బడదాం ఉపాధ్యాయుడు చదివిన నాగప్రసాద్ ఆధ్వర్యంలో టీచర్లు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ పవర్ పాయింట్ ప్రదర్శన కోలాటం, దింసా నృత్యం, జానపద గానం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తరపున కూచిపూడి నృత్యం, సాంప్రదాయ కథలు, బుర్రకథ, హరికథ, లంబాడి నృత్యం, కలంకార చిత్రకళ, అష్టకళల ప్రదర్శన, తెలుగు జానపద గీతాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఆంధ్ర సాంస్కృతిగా సంపదను పరిమించిన ఈ ప్రదర్శన వైవిధ్యం రంగుల హరిత సాంప్రదాయాలలో ఇతర రాష్ట్రాల శిక్షణార్థుల నుండి ప్రశంసలు అందుకుంది.. ఉదయపూర్ లో జరుగుతున్న ఈ సీసీఆర్టీ శిక్షణ శిబిరం ఉపాధ్యాయులకు జ్ఞాన మార్పిడి వేదికగా నిలుస్తూ సృజనాత్మకత బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో అలాగే భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ భావనను బలే పతం చేయడంలో కీలకపాత్ర పూజిస్తుందని తెలిపారు. ఉదయ్‌పూర్‌లో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరం ఉపాధ్యాయులకు జ్ఞాన మార్పిడి వేదికగా నిలుస్తూ, సృజనాత్మక బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో, అలాగే "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ భావనను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందినీ ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తెలిపారు.

ఎంపీడీఓ ఆధ్వర్యంలో 16వ విడత సామాజిక తనిఖీ సమావేశం



విశాలాంధ్ర - చింతూరు : చింతూరు ఎండిఓ సుండం శ్రీనివాస్ దొర ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో 16వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. చింతూరు మండలంలో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకం నందు వివిధ పనులకు సుమారు వేతన రూపంలో 13 కోట్లు, మెటీరియల్ రూపంలో పనులు చేయటం జరిగింది. ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు సామాజిక దానికి బృందం వారు గ్రామపంచాయతీ లోని ప్రతి గ్రామంలో ఉగాది హామీ పథకం నందు పనిచేసిన శ్రామికులను కలిసి క్షేత్ర స్థాయిలో ఉపాధి పనులను పరిశీలించడం జరిగింది. మండలంలో జరుగు 16వ విడత నందు ఉపాధి హామీ పథకంలో పనిచేయు సామాజిక తనిఖీ బృందం వారు గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఐటిడిఏ, ట్రైబల్ వెల్ఫేర్, ఫారెస్ట్ శాఖ ల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎండిఓతో పాటు డిప్యూటీ ఎండిఓ గుంపెనపల్లి మోహన్రావు, ఎస్ఆర్‌పి ఎం.శ్యామ్‌రాజా, సామాజిక తనిఖీ బృందం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఐటిడిఏ, ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు అధ్వాన్నం

సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టండి... కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

విశాలాంధ్ర - సాలూరు : టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు అధ్వాన్నంగా ఉందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు మండిపడ్డారు.శనివారం పురపాలక ఛైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్‌లు తమ వార్డులలో కలుగుతున్న అసౌకర్యాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పట్టణంలో సామాజిక మరుగుదొడ్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలనుండి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన మహిళలకు అనునిత్యం సమస్య తలెత్తుతుందని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతీసారి సభలో అనుమతి లభిస్తున్నప్పటికీ నేటికి మరమ్మత్తులు చేయక పోవడానికి గల కారణాలను తెలియజేయాలని 16 వ వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావు నిలదీశారు.అలాగే పట్టణంలో ఏరియా ఆసుపత్రికి 30 లక్షల నిధులతో రింగ్ రోడ్డు పనులను చేపట్టాలని మంత్రి సంధ్యారాణి ప్రతిపాదనను ఆమోదించలేమని వైకాపా కౌన్సిలర్‌లు తేల్చి చెప్పారు. మున్సిపాలిటీలో నిధులకొరత ఉన్నందున ఆసుపత్రికి రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టలేమన్నారు. అభివృద్ధికి మంత్రి తీసుకువచ్చారని చెబుతున్న రూ.2 కోట్ల నిధులతో ఏఏ వార్డులలో అభివృద్ధి పనులు జరుగుచున్నాయో చూపాలని అధికారులను అడిగారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధమని తమలాంటి వారిని తప్పుపడుతూ అనుమతులు మంజూరు చేయడం లేదని లంచాలు అధికంగా ఇచ్చేవారికి నిబంధనలు అడ్డు తగలవన్నట్లు వారి కోరిన విధంగా అనుమతులు ఇస్తున్నారన్నారు. తఇటువంటి విధానం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.రత్నాకర్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.